EENADU 18.5.2008
(SUNDAY BOOK)



# ఇక, పురుగు చావదు

ఆకులు తింటూ పెరుగుతుంది. కుదురుగా ఓ గూడు అల్లుతుంది. ఆ గూడులోనే చిక్కుకుని ప్రాణాలు విడుస్తుంది. విలువైన పట్టును మనకి ఇస్తుంది. ఇదీ పట్టుపురుగు జీవిత చరిత్ర. ఇది ఎప్పటికీ ఇంతేనా? పట్టుని తీయాలంటే పురుగుల్ని చంపాల్సిందేనా? ఈ హింస తప్పదా? ఈ ఆవేదనకి సమాధానమే... అహింసా సిల్క్!

"ఏంటీ, చంపేస్తారా..! సలసల కాగే నీళ్లలో పురుగుల్ని పడేస్తారా? వాటి నుంచి వచ్చిన దారంతో నేసిన చీరా ఇది! ఇంత హింసా? నాకీ చీరొద్దు."

ఆప్కో అధికారులు ముఖాలు మారిపోయాయి. తాము తెచ్చిన చీరను చూసి రాష్ట్రపతి వెంకటరామన్ భార్య జానకీ వెంకటరామన్ ఇలా స్పందిస్తారని వాళ్లు ఊహించలేదు.

ఈ సంఘటన: 1992 నాటిది.

స్థలం: హైదరాబాద్‌లో రాష్ట్రపతి అతిథి గృహం.

★ ★ ★

కొన్నాళ్ల తరవాత...

స్థలం: ఆప్కో ఎక్స్‌పోర్ట్ హౌజ్, నాంపల్లి.

సినీనటి అమల అక్కడికి వచ్చారు. కొన్ని కాటన్ దుస్తులు కొన్నారు. ఆమె స్వయంగా తమ దుకాణానికి వచ్చినందుకు ఆప్కో సిబ్బంది ముచ్చటపడ్డారు. అమలతో ఫొటోలు దిగి, ఆమెకో పంజాబీ డ్రెస్సును బహూకరించారు. ఆమె తిరస్కరించారు! కారణం మీరు ఊహించిందే... 'పట్టుపురుగులను హింసించి తయారు చేసిన ఈ డ్రెస్సును నేను ధరించ లేను' ...ఇది అమల స్పందన.

పై రెండు సంఘటనలే రాజయ్యలో ఆలోచనలు రేకెత్తించాయి. 'నిజమే... పట్టు తీయాలంటే పురుగుల్ని చంపాలా? మరో మార్గం లేదా?' అనుకున్నారాయన.

వీటికి జవాబులు...దాదాపు ఎనిమిదేళ్ల తరవాత దొరికాయి ఆయనకి.

'జానకీ వెంకటరామన్, అమల అన్న మాటలు నన్ను ఆలోచనలో పడేశాయి' అంటారు హైదరాబాద్‌లోని ఆప్కోలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కుసుమ రాజయ్య. ఆ తరవాత పురుగుల్ని చంపకుండా పట్టును తీసే పద్ధతిని కనిపెట్టే పనిలో పడ్డారాయన. 'ప్రయోగాలు చెయ్యాలి... పరికరాలు కావాలి... మరి, ఖర్చులకు సొమ్ము?' ఆలోచనలోపడ్డారు రాజయ్య. దాచుకున్న పి.ఎఫ్. సొమ్ము గుర్తొచ్చింది. దాంతోనే ప్రయోగాలకు శ్రీకారం చుట్టారు.

కొన్ని నెలల తరవాత...

ప్రయోగాలు ఎక్కడ వేసిన గొంగళిలా అక్కడే... ప్రయోజనం లేదు. డబ్బులు కరిగిపోయాయి... రాజయ్య పట్టుదల సడల్లేదు. తెలిసిన వారందరికీ విషయం చెప్పి సాయపడమన్నారు. 'ఇది టైం వేస్ట్ వ్యవహారం. పురుగును చంపకుండా పట్టుతీయడం అసాధ్యం' అన్నవాళ్లూ రాజయ్యకు ఎదురయ్యారు. కానీ, అందరూ ఒకేలా ఉండర్లుగా... కొంతమంది మిత్రులు రాజయ్యకు ఆర్థిక సహాయం అందించారు. మరో ఏడాదిపాటు శ్రమించారు రాజయ్య. ఈసారి ప్రయోగాలు వృథాకాలేదు... ఫలించాయి.

## కొత్త దారి

మామూలుగా... పట్టుపురుగు తన లాలాజలంతో చుట్టూ ఓ గూడును అల్లుకుంటుంది. ఆ గూడులోనే ఓ వారంపదిరోజుల వరకూ నిద్రావస్థలో ఉంటుంది. తరవాత గూడును ఛేదించుకుని సీతాకోకచిలుక రూపంలో బయటకి వచ్చేస్తుంది. అప్పుడు పట్టుగూడుకు ఉన్న దారమంతా తెగిపోతుంది. కాబట్టే ఆ దశలో ఉన్నప్పుడే గూళ్లను వేడి నీటిలో పడేసి దారాలు తీస్తుంటారు. ఇది ఇప్పటివరకూ అనుసరిస్తున్న పద్ధతి.

రాజయ్య కనిపెట్టిన కొత్త పద్ధతి ఏంటంటే... పురుగు బయటకి వచ్చేశాక రంధ్రాలుపడ్డ ఆ గూళ్లని సేకరిస్తారు. పత్తిని వడికి దారం తీసినట్టుగానే మిల్లులో ఈ గూళ్లనుంచి పట్టుదారం తీస్తారు. ఇదే అహింసా పద్ధతి. మామూలు పద్ధతిలో నేసిన వస్త్రాల ధరల కంటే అహింసా పద్ధతిలో తయారైన వస్త్రాల ధర కాస్త ఎక్కువగానే ఉంటుంది.

## ఆలయాల్లో అవే...

రాజయ్య కృషి ఫలించింది. 2001 నుంచి అహింసా వస్త్రాలు మన మార్కెట్లోకి వచ్చాయి. ప్రస్తుతం మన రాష్ట్రంలో కొన్ని దేవాలయాల్లో జరిగే ప్రత్యేక పూజలకు వీటినే వాడుతున్నారు. అంతేకాదు, తను కనిపెట్టిన విధానానికి పేటెంటూ సంపాదించుకున్నారు రాజయ్య.

'నిజమా... పురుగుల్ని చంపకుండా తయారైన పట్టు వస్త్రాలా ఇవి'... రాజయ్య నుంచి అహింసా సిల్క్ దుస్తుల్ని అందుకున్న అమల ఆశ్చర్యంతో ఆనందంతో అన్న మాటలివి. జానకీ వెంకటరామన్ కూడా ఈ అహింసా సిల్క్ గురించి తెలుసుకుని ఈయన్ని మెచ్చుకున్నారు. అంతేకాదు, ఢిల్లీకి చెందిన ఓ సంస్థ, తైవాన్‌లోని మరో సంస్థ రాజయ్య కృషిని ప్రశంసిస్తూ అవార్డులనూ అందజేశాయి.

– పాపారావ్ సాంబత్తుల
న్యూస్‌టుడే, హైదరాబాద్





## ● బాపూ ఏం చెప్పారు?

మద్యం.. అది కేవలం మనుషుల ధనాన్ని మాత్రమే కాదు, తర్కాన్ని కూడా దోచుకుంటుంది. వేశ్యాగృహాలకు మనం అనుమతులివ్వం. దొంగలకు అవసరమైన సౌకర్యాలు కల్పించం. ఆ రెండింటి కన్నా హేయమైనది మద్యపానం. ఎందుకంటే చాలా సందర్భాల్లో ఆ రెండింటికీ మద్యపానమే కారణమవుతుంది. నేను దేశానికి ఒక గంటపాటు నియంతగా ఉంటే చేసే మొదటి పని.. మద్యం దుకాణాలన్నింటినీ మూయించడమే.

మద్యపానం

## ● మనం ఏం చేశాం?

భారతదేశంలో మద్యపానం రోజురోజుకూ మితిమీరుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం 2010-2017 మధ్య భారతదేశంలో ఆల్కహాల్ వినియోగం 38 శాతం పెరిగింది. 2005లో సగటు భారతీయుల వార్షిక మద్యం వినియోగం 2.4 లీటర్లుగా ఉండగా.. 2016 నాటికి అది 5.7 లీటర్లకు పెరిగింది. మరీ ముఖ్యంగా.. మద్యం అమ్మకాలు, వినియోగం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు కూడా ఉంటున్నాయి. నాగాలాండ్, మిజోరం, గుజరాత్, బిహార్ లక్షద్వీప్‌ల్లో మాత్రం మద్యపానంపై పూర్తిస్థాయి నిషేధం ఉంది. మిగతా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతోంది.



### కొల్లాయి కట్టిన క్షణం

1921లో గాంధీ మ
మదురైకి రైల్లో వెళ్త
ప్రయాణికులు చౌక
దుస్తులు ధరించడ
వారికి ఖాదీ దుస్తు
ఆర్థిక స్తోమత లేద
బాధపడ్డారు. దేశం
మంది చాలీచాలని
ధరిస్తున్నారని తెలు
కొల్లాయి ధరించా
నిర్ణయం తీసుకు

# పట్టు వచ్చె.. పురుగూ బతికే!

## అహింసా పద్ధతిలో పట్టు సేకరణ.. కుసుమ రాజయ్య నేర్పు.. గాంధీ మార్గమే స్ఫూర్తి

నార్సింగ్/హైదరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): పట్టుపురుగు చావందే దాన్నుంచి పట్టు తీయడం సాధ్యం కాదు. ఆయన తీస్తే మాత్రం పట్టు వస్తుంది.. పురుగూ బతుకుతుంది! గాంధీజీ అహింసా సిద్ధాం తం స్ఫూర్తితో ఈ విధానాన్ని కనుగొని ఆచరిస్తున్న ఆయనే హైదరాబాద్ మణికొండకు చెందిన కుసుమ రాజయ్య! అతడిని 'అహింసా గాంధీ' అని పిలుస్తారు. రాజయ్య స్వస్థలం భూపాలపల్లి జిల్లా నాగారం. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆప్కోలో పనిచేసి రిటైర్ అయ్యారు. ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీలో శిక్షణ పొందిన ఆయన ఆప్కోల్లో అనేక రకాల డిజైన్లను ఆవిష్కరించారు. 1991లో అప్పటి రాష్ట్రపతి వెంకట్రామన్ భార్య జానకీ వెంకట్రామన్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు అడిగిన ఓ చిన్న ప్రశ్న ఆయన్ను ఆలోచింపజేసింది. పట్టుపురుగులను చంపకుండా పట్టుచీరలు తయారు చేయలేరా? అని రాజయ్యను ఆమె అడిగారు. ఆ దిశగా ఎన్నో పరిశోధనలు చేసిన రాజయ్య పట్టుపురుగులను చంపకుండా పట్టును బయటకు తీస్తున్నారు.



అమెరికాలోని హోస్టన్‌లో 'అహింసా పట్టు చీరలు' గురించి వివరిస్తున్న రాజయ్య

### ఎలా తీస్తారు?

సాధారణంగా పట్టు పురుగులను వేడినీళ్లలో వేసి చంపి పట్టును తీస్తారు. రాజయ్య అలా చేయరు. పురుగు నుంచి పట్టును తీసి వాటిని వదిలేస్తారు. పట్టుపురుగులను చంపితే 70-90% పట్టు వస్తుంది. చంపకుండా పట్టును తీసి పురుగులను వదిలేస్తే 17 శాతమే వస్తుంది. అయినా పర్వాలేదని పట్టు పరుగు అదనంగా 7రోజులు బతుకుందని, తనకు ఆ సంతృప్తి చాలని రాజయ్య అంటారు. ఈ ఆవిష్కరణను ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రోత్సాహం లభించలేదు. ఆయనే సొంతంగా మగ్గాలు ఏర్పాటు చేసుకున్నారు. గాంధీ మార్గాన్నే నమ్ముకొని పురుగులను చం పకుండా పట్టును తీస్తున్నారు. ఈ తరహాలో పట్టును సేకరించి రాజయ్య నేయించిన ఓ చీరను వెంకట్రామన్ కూతురు కొనుగోలు చేసి తన తల్లి జానకికి బహుమతిగా ఇచ్చారు. పలువురు హాలీవుడ్ ప్రముఖులు కూడా రాజయ్య నుంచి పట్టు చీరలు కొన్నారు. అమెరికా, సింగపూర్, మలేసియా, ఇండోనేసియా దేశాల ప్రముఖులు రాజయ్యను సత్కరించారు. పట్టు పరుగు నుంచి పట్టును తీయడాన్ని ప్రపంచానికి చైనాయే నేర్పినా పురుగును చంపకుండా పట్టును తీసే పద్ధతిని తానే కనుగొన్నానని ఆయన గర్వంగా చెబుతారు. తాను అహింసా విధానంతో తీసిన పట్టుతో జాన్‌పోప్ కు కుర్తా కుట్టించానని చెప్పారు.

### 'వివేక వర్ధిని'లో గాంధీ

**1929 ఏప్రిల్ 7**న మహాత్మాగాంధీ హైదరాబాద్‌లో పర్యటించారు. జాంబాగ్‌లోని వివేక వర్ధిని పాఠశాల ఆవరణలో 'హరిజనోద్యమ' బహిరంగ సభకు హాజరైన గాంధీ సభలో ఉపన్యసించి అందరిని ఉత్తేజపరిచారు. సందర్శకుల రిజిస్టర్‌లో గుజరాతీ భాషలో సందేశం రాసి అబ్బురపరిచారు.



# నువ్వో సిద...
# నువ్వే ఆద...

### గాంధీజీ స్మరణలో ...

న్యూఢిల్లీ, అక్టోబరు 1: గాంధీజ
సిద్ధాంతం.. ఓ మతం.. ఓ నిజం
శాంతి అనే యుద్ధం చేసి వారికి
క్రాంతి. భారతావని ఖ్యాతిని విశ్వవ్యా
150వ జయంతి బుధవారం. ఆయన
మైనదనే సంకల్పం చెప్పుకొనేందుక
మయ్యాయి! శ్రీలంకలోని జాఫ
రాయబార కార్యాలయ అధికారు
ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి
బస చేసిన జాఫ్నా హౌస్‌ను
అంజలేంద్రన్ ఆధునీకరించారు. బా
'రఘుపతి రాఘవ రాజారాం..' కీర్తన
చర్చాగోష్ఠులు, వ్యాసరచన పోటీలు
లోని క్లిఫోర్డ్ పియర్ వద్ద మహా
ఏడాది ఆ దేశ మాజీ ప్రధాని చోక
మోదీ ఆవిష్కరించారు. బుధవారం
భారత రాయబార కార్యాలయం ఆధ
మాలు జరగనున్నాయి. లండన్
పార్లమెంట్ స్వైయిర్ సహా వివిధప్ర
ళులర్పించనున్నారు. దుబాయ్‌లో
పయనిద్దాం' అనే కార్యక్రమం నిర్వ
రాయబార కార్యాలయం వివిధ ఏజె
జనవరి దాకా ప్రత్యేక కార్యక్రమాలు
లియాలోని మెల్‌బోర్న్‌లో వారం రో
బిషన్, చర్చాగోష్ఠులు జరగనున్నా
ప్రార్థనలు నిర్వహిస్తారు. నెదర్లాండ్
హిస్తారు. బాపూజీ 150వ జయంతి
పుణెలోని యెరవాడ జైల్లో ఖైదీల
చేయనుంది. బాపూజీ-అంబేడ్కర్
ఒడంబడికి వేదికైన ఈ జైల్లోని 'గ
మాన్ని నిర్వహించనున్నారు. స్వా
రోజుల్లో యెరవాడ జైల్లో గాంధీజ
ఢిల్లీ హరిజన్ సేవక్ సంఘ్‌లో జరిగే
పతి ప్రణబ్ ముఖర్జీ పాల్గొంటారు.
లోని మహాత్మాగాంధీ మ్యూజియం
న్నారు. ఢిల్లీలో జరిగిన లలిత్ అర్ప
శవారం ప్రత్యేక

www.manatelangana.news
మనపేజీ మనందరిపేజీ
హైదరాబాద్ | ఆదివారం | 16 అక్టోబర్ | 2016
MANA TELANGANA



# ...ంధు

...కి మద్దతు లభించింది. ఎందుకంటే భారత్ ...్జాతీయ నియమాలకు అనుకూలంగానే వున్నది. ... రివర్ జలాల పంపిణీ సందర్భంగా మెక్సికో- ... తలెత్తిన వివాదం సందర్భంగా అమెరికా అటార్నీ ...ిన పరిష్కారానికి (Grand River Classic ...ంగానే భారత నిర్ణయం ఉంది.

...ు విఫలం కాగా భారత్‌తో సంధికి రాక తప్పలేదు ...మిలా 1960 సెప్టెంబర్ మాసంలో సింధుజలాల ... కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధు, దాని ...ు సమూహాలుగా విభజించారు. తూర్పు ప్రాంత ...ట్లెజ్, బియాస్‌లు ఒక వర్గంగా, పశ్చిమ ప్రాంత ...జీలమ్, చీనాబ్‌లు ఇంకొక వర్గంగా విభజిం చడం ...తూర్పు ప్రాంత నదులు భారత్ వాటాకు రాగా ...ంత నదులైన సింధు, చీనాబ్, జీలంలపై పాక్‌కు ...ించింది. అయితే పాక్ పరిధిలోకి వెళ్లిన నదులను ...రాలకు వాడుకునే హక్కు నైసర్గికాధి పత్యం గల ...ంటుంది. కానీ వ్యవసాయానికీ, విద్యుత్ ఉత్పత్తికి ...డుకోవడానికి లేదు. కానీ 1960 ఒప్పందంలో ... బట్టి ఇతర సమస్యలను పరిష్కరిం చుకోవడానికి ...దంలోని అనుబంధంలో పేర్కొన్న వ్యక్తులను ...లుగా (Arbitrators) ఎంచుకొని పరి...వాలని ఉంది. కానీ ఆ అవకాశాన్ని వినియోగించు... ఇరుదేశాలు విఫలమయ్యాయి. 1960 ఒప్పందా...ించాయి. అందులో భారత్ ముందుంది. ఒప్పం... పశ్చిమ ప్రాంత నదుల సముదాయంలో ఒకటైన ... విద్యుత్ ఉత్పాదనకు ఒక ఆనకట్ట (ప్రాజెక్టు)ను ...కి ఉద్యమించింది భారత్. 1992లోనే ప్రతిపాదిం...జెక్టు పేరు బాగ్లిహార్.

...కాశ్మీర్ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయడానికై ... ఈ నిర్మాణాన్ని పాకిస్థాన్ వ్యతిరేకిస్తున్నా దాన్ని ...లు సకాలంలో చేపట్టకపోవడం భారత్‌కు కలి... అందుకే నిస్సహాయ స్థితిలో ఉన్న పాకిస్థాన్ సింధు ...ర్విభజించాలని కోరుతున్నది. అయితే అది జరిగే ...త మధ్యవర్తిత్వం వహించిన అమెరికా, ప్రపంచ ...షయంలో తలదూర్చ డానికి నిరాకరించడంతో ... ప్రయత్నంగా అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ...కిస్థాన్.

...ితి ఆధ్వర్యంలో ...యస్థానం 1945లో ... జనవరి నుండి నెద...్ నగరంలో పని...ంచింది. అయితే ఈ ...రణాధికారానికి పరి...

... సభ్య దేశాలన్నీ ఈ ...్యాయస్థాన పరిధిలోకి ...ాల సమ్మతితోనే ఆ ...ాధికారాన్ని పొందు...



కె. అశోక్ రెడ్డి
హైకోర్టు అడ్వొకేట్
సెల్: 9849717845




స్పెయిన్‌కు చెందిన బిడ్ వన్ గ్రూపు కుసుమ రాజయ్యను క్వాలిటీ సమ్మిట్ అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం

# గాంధీ పట్టు

## అహింస మార్గంలో పట్టు తీసి చీరలు తయారుచేస్తున్న కుసుమ రాజయ్య

పట్టుపురుగులను చంపకుండా పట్టునూలును తీసి, చీరను నేస్తే ఆ ఆలోచనే అహింస సిల్క్ చీరల తయారీకి కారణమైంది. ఇది కుసుమరాజయ్య ఆలోచన. ఈ ఆలోచనకు కారణం ఒక వ్యక్తి వేసిన ప్రశ్న. ఆమె మరెవరో కాదు మాజీ రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ భార్య జానకి వెంకట్రామన్. ఆవిడ పట్టుపురుగులను చంపకుండా నేసిన పట్టుచీరలు ఉన్నాయా అని అడిగారట. ఇది 1992లో జరిగిన సంఘటన. ఈ చిన్న సంఘటనే నూతన ఆవిష్కారానికి తెర తీసింది. 1992లో పడ్డ బీజంతో కుసుమ రాజయ్య శాంపిల్ పట్టుచీర నేశారు. అయితే, కొంత విరామం తరువాత 2000 సంవత్సరంలో దీని మీద విస్తృత పరిశోధన చేశారు. రాజయ్య పట్టు పురుగులను చంపకుండా పట్టుగూళ్ల నుండి దారాన్ని తయారుచేస్తున్నాడు. గాంధీ అహింసా సిద్ధాంతాల స్ఫూర్తితో రాజయ్య దీనికి అహింస సిల్క్ అని పేరు పెట్టారు.

మేనకాగాంధీ, షబనా అజ్మీ, జయజైట్లీ, సోనియాగాంధీ, విదేశాలకు చెందిన కాట్నికక్స్, మేరి ఇలా వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాజయ్య సిల్క్‌కు ఆకర్షితులయ్యారు. రాజయ్య తయారుచేసేది మల్బరీ సిల్క్ లేదా అహింస సిల్క్. మిగిలిన వారు తయారుచేసేది వైల్డ్ సిల్క్. మల్బరీ సిల్క్ లేదా అహింస సిల్క్ ద్వారా 35 శాతం పట్టుదారాన్ని మాత్రమే పట్టుగూడు నుండి రాబట్టగలుగుతారు. అదే వైల్డ్ సిల్క్‌లో 85శాతానికి పైగా సిల్క్ దారం తయారవుతుంది. అయితే, ఎంత నష్టానైనా భరిస్తూ రాజయ్య మొక్కవోని దీక్షతో అహింస సిల్క్‌ను తయారుచేసి చీరలు, ధోవతులు, స్కార్ఫ్‌లు, స్టోల్స్, హోజియరి, ఫ్యాబ్రిక్ తయారుచేస్తున్నారు. అయితే, వీటి ఖరీదు మిగిలిన పట్టువస్త్రాలం కంటే కొంచెం ఎక్కువగానే ఉంటుంది.

త్రివేండ్రంకు చెందిన ఆయుర్వస్త్ర వద్ద రంగులు కొనుగోలు చేస్తారు. ఆయుర్వేద వనమూలికలతో ఈ రంగులను తయారుచేస్తారు. శ్రీకాళహస్తిలో తయారయ్యే కలంకారి రంగులు అచ్చమైన వెజిటబుల్ రంగులంటారు. వీటిని కూడా రాజయ్య అహింస సిల్క్‌కు వాడుతారు. కాళేశ్వరం, భూపాలపల్లి, మహదేవ్‌పూర్, మంచిర్యాల దగ్గర చెన్నూరు ఇలా వివిధ ప్రాంతాలలో, వివిధ రకాల పేర్లతో పట్టుచీరలు, పట్టుధోవతులు నేస్తున్నారు. ఈ కలనేత వివిధరకాల రంగుల సమ్మేళనం. కళ్లను సమ్మోహనపరిచే వర్ణాల సమ్మిశ్రమం. పట్టుతోటే పుట్టినరోజైనా, పెళ్లి వేడుకైనా. పట్టు భారతీయ వనితల జీవితాలతో పెనవేసుకుపోయిన అందాల హరివిల్లు అంటారు రాజయ్య. కుసుమ రాజయ్యను ఎన్నో అవార్డులు వరించాయి. స్పెయిన్‌కు చెందిన బిడ్ వన్ గ్రూపు క్వాలిటీ సమ్మిట్ అవార్డుతో న్యూయార్క్‌లో సత్కరించింది. ఈ అవార్డును కుటుంబసభ్యులతో ఆయన అందుకున్నారు. ఇంతలా పట్టుపురుగుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రకటనలకు పెద్దపీట వేయని కుసుమ రాజయ్యకు ఒక తీరని కోరిక ఉంది. అదేమిటంటే, హైదరాబాద్ అనగానే బిర్యానీ, ముత్యాలు ప్రముఖంగా పేర్కొంటారు. అలాగే, అహింస సిల్క్‌ను కూడా ప్రభుత్వం హైదరాబాద్ కీర్తికిరీటాల వరుసలో చేర్చాలన్నదే ఆయన కోరిక.



వడ్లమాని దుర్గ
సెల్: 9640986282

## గృహపరిశ్రమగా

# అహింస పద్ధతులలో 'పట్టు'

### ఆప్కో టెక్నికల్ అధికారి కుసుమ రాజయ్య

(ఆన్‌లైన్, విజయవాడ)

పట్టుగుడ్లనుంచి దారాన్ని తీయాలంటే వాటిని సల సల కాగే నీటిలో పడేస్తారు. అతరువాత దారం తీసే ప్రక్రియను కొనసాగిస్తారు. ఈ హింసావిధానాన్ని కాదని సుమా రు ఆరు సంవత్సరాల క్రితం 'అహింస'విధానంలో పట్టుదారాన్ని తీయడాన్ని ఆప్కో టెక్నికల్ అధికారి కుసుమ రాజయ్య కొనుగొన్నారు. ఆయన హైదరాబాద్‌లో పనిచేస్తున్నారు. నగరంలో సోమవారం జరిగిన ఆప్కో వర్క్‌షాప్ సందర్భంగా ఆయన నగరానికి వచ్చారు. ఈయన కనుగొన్న విధానంలో నేసిన పట్టువస్త్రాలను కంచికామకోటి పీఠం, గణపతి సచ్చిదానంద దత్త పీఠం, మేనకాగాంధీ, ఇంకా దేశ విదేశా



లలో ఆదరణ లభిస్తున్నదని రాజయ్య చెప్పారు. అహింస విధానంలో పట్టుదారం తీయడం కొంత రిస్క్‌తో కూడుకున్నదని, పైగా ఖరీదు కూడా ఎక్కువగా ఉంటుందని ఆయన వివరించారు. ఆయనతో 'ఆన్‌లైన్' ఇంటర్వ్యూ...

? మీరు ఈ విధానాన్ని ఎప్పుడు కనుగొన్నారు?

! సుమారు ఆరు సంవత్సరాల క్రితం కనుగొన్నాను. పర్యావరణ ప్రేమికురాలు మేనకాగాంధీ ఈవిధానాన్ని బాగా మెచ్చుకున్నారు. కొన్ని ఆశ్రమాలలో ఈ పట్టువస్త్రాలను విని యోగిస్తున్నారు. విదేశాలలో కూడా ఇప్పుడిప్పుడే ప్రచారం లభిస్తోంది.

? అహింసా విధానంలో పట్టువస్త్రం తయారీ అంటే ఏమిటి?

! సాధారణంగా పట్టుపురుగులు మల్బరీ ఆకులను తింటాయి. ఆతరువాత లాలాజలం విడుదల చేస్తాయి. దాని నుంచి వచ్చే జిగటదారంతో గూళ్ళుపెడతాయి. గూళ్ళలో కకూన్‌లు ఉత్పత్తి అవుతాయి. పట్టుదారం కావాలంటే కకూన్లను సలసల కాగే వేడినీళ్ళలో వేస్తారు. అవి చచ్చిపోయాక మళ్ళీవాటినుంచి పట్టు దారం తీసే ప్రక్రియ చేపడతారు. అయితే నేను కనుగొన్న విధానంలో కకూన్‌లు సీతాకోక చిలుకల్లా మారి ఎగిరిపోతాయి. ఇలా ఎగిరిపోయినప్పుడు మిగతాగూడులో ఉండే జిగటతో ప్రత్యేకంగా దారం తీయడం అనమాట. దీనికే అహింసా విధానం అని పేరుపెట్టాను.

? ఈ విధానంలో వచ్చేలాభం ఏమిటి?

! లాభం ఉండదు. కాని అహింసా విధానంలో పట్టుదారం తీసి వస్త్రం నేసి దానిని ధరించడం వల్ల స్వచ్ఛమైన పట్టు ధరించినట్లవుతుంది. పైగా ఆరోగ్యానికి కూడా మంచిది. సాధారణ ప్రక్రియ కంటె ఈవిధానంలో కేవలం 16 శాతం మాత్రమే దారం వస్తుంది. అందుకే దీని ఖరీదు ఎక్కువ.

? మధ్యతరగతికి అందుబాటులో పట్టు వస్త్రం దొరకదుకదా?

! నిజమే. అయితే ప్రతి ఇంట్లోనూ తయారు చేసుకోవచ్చు. అయితే రిస్క్‌తో కూడిన పని. 100 కెజీల కకూన్‌లుంటేగాని 15 నుంచి 18 శాతం దారంరాదు. మరింతగాప్రచారంచేసేందుకుప్రయత్నిస్తున్నాం.

యిన ఆనందాన్ని పిల్లల ద్వారా పొందుతూ సంప్రదాయ 'నృత్యమేవజయతే' అంటున్న ఈ నవతరం పోకడపై ప్రత్యేక కథనం... - సిటీబ్యూరో, న్యూస్‌లైన్

సాధన, మెమొరీ ప్రభావం మన చదువు, సంబంధిత రంగాల్లో రాణించడానికి ఎంతగానో ఉపయోగపడు తుంది. - మోనీషా, కూచిపూడి విద్యార్థి

నా చదువుపై కూడా ఉంది. మొదట్లో కంటే మెరు గైన ఫలితాలను సాధించగలుగుతున్నా. - దేదీప్య, భరతనాట్య విద్యార్థి

గౌరవం, చక్కని నడత, నడ... టవుతుంది. - కోకా వి... నృత్య శి...

SAKSHI - 24/3/2012

# 'అహింసా' వస్త్రాలు

భారతీయ జీవన విధానంలో 'పట్టు' లేనిదే శుభకార్యం లేదు. ప్రతి ఇంట్లో కనీసం కొన్ని పట్టు వస్త్రాలైనా ఉంటాయి. కంచి నుంచి ఉప్పాడ వరకు, ధర్మ వరం నుంచి బెనారస్ వరకు మహిళల మనస్సు దోచుకుంటున్న ఈ పట్టు వస్త్రాలను అహింసా పద్ధతిలో త యారు చేస్తూ ఆకట్టుకుంటున్నారు నగరానికి చెందిన కుసుమ రాజయ్య. మూడు దశాబ్దాలుగా ఆయన 'ఆప్కో'లో ఉన్నతా ధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. తీరిక సమయాల్లో పట్టు రంగంపై పరిశోధ నలు చేస్తున్నారు. - బేగంపేట, న్యూస్‌లైన్



'అహింసా' పట్టు చీర (ఇన్‌సెట్‌లో పట్టు పురుగులు)

## సందేశం

ఒక గ్రాము పట్టును తయారు చేసేందుకు 15 పట్టు పురుగులను సలసలకాగే వేడినీటిలో వేసి చంపు తారని మీకు తెలుసా? 1500 పట్టు పురుగులను చంపితే ఒక మీటరు దారం తయారవుతుంది. కుసుమ రాజయ్య మాత్రం దీనికి విరు ద్ధం. పట్టు పురుగులను చంపకుండా, అవి సహజంగా చనిపోయేవరకు వేచి చూస్తారు. ఆ తర్వాతే వాటి నుంచి దారం తీస్తారు. వస్త్రాల తయారీలోనూ సహ జ రంగులనే వాడుతారు. వాటిని 'అహింసా సిల్క్'అనే పేరుతో అంత ర్జాతీయ స్థాయిలో విక్రయిస్తున్నారు.

**నేపథ్యం...**

కుసుమ రాజయ్య వరంగల్ జిల్లా భూపాలపల్లిలో దిగువ మధ్యతరగతికి చెందిన సాంప్రదాయ చేనేత కుటుంబంలో పుట్టారు. వ్యవసాయమే జీవనాధారం. పాఠశాల విద్యను వరంగల్‌లో పూర్తిచేశారు. వస్త్రరంగంపై ఉన్న ఆ సక్తితో 1976-79లో తమిళనాడులోని సేలంలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ కళాశాలలో చేరారు. హ్యాండ్లూమ్ టెక్నాలజీలో డిప్లొమా తీసుకున్నారు. అనంతరం ఆప్కోలో చేరారు. విధి నిర్వహణలో భాగంగా అప్పటి రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్ సతీమణి జానకీవెంకటరామ న్‌ను కలిసే అవకాశం రాజయ్యకు లభించింది. పట్టు పురుగులను చంప కుండా పట్టు వస్త్రాలు నేయవచ్చా? అని ఆమె ప్రశ్నించడంతో రాజయ్య తీవ్ర ఆలోచ నలో పడిపోయారు. వెంటనే పరిశోధన ప్రారంభించారు. పురు గులను చంపకుండా, అవి సహజంగా చనిపోయేవరకు వేచి ఉండి వాటి నుంచి దారం తీసే పద్ధతిని కనుగొన్నారు.

**ధర కాస్తా ఎక్కువే...**

మామూలు పద్ధతితో పోల్చుకుంటే ఇలా పట్టు వస్త్రాలను తయారు చేయడానికి ఖర్చు మూడింతలవుతుంది. అయినా ఈ విధానం ద్వారా పట్టును ఉత్పత్తి చేయాలని రాజయ్య నిర్ణయించుకున్నారు. సహజ రంగులను మాత్రమే వినియోగించి వస్త్రాలను నేయడం ప్రారంభించారు. www.ahimsasilks.com పేరుతో ఆన్‌లైన్ మార్కెటింగ్ మొదలుపెట్టారు. 2006లో 'ఎకో ఫ్రెండ్లీ మెథడ్ ఆఫ్ మానుఫ్యాక్చ రింగ్ సిల్క్‌యార్న్' పేరుతో పేటెంట్ లభించింది. సోనియాగాంధీ, షీలాదీక్షిత్, ప్రసిద్ధ హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సతీమణి తదితరులు అహింసా సిల్క్ కస్టమర్లు.

**సొంతంగానే అన్ని పనులు...**



పట్టు పురుగులు సహజంగా చనిపోయేవరకు వేచి ఉండి ఆ తర్వాత వాటి నుంచి దారం తీస్తా ను. సహజ రంగులనే నేతకారు లకు ఇచ్చి వస్త్రాలు తయారు చేయి స్తున్నాను. విభి న్న నమూనా లను రూపొందిం చడం, ఆర్డర్ తీసు కోవడం, వస్త్రాల ప్యాకింగ్, డెలివరీ తదితర పనులన్నీ స్వయంగా చేసుకుంటాను. కొద్దిగా ధర ఎక్కువైనప్ప టికీ పర్యావరణ, జీవకా రుణ్య ప్రేమికులు మా దగ్గర వస్త్రాలు కొను గోలు చేస్తున్నారు.

- కుసుమ రాజయ్య



# Weaves of peace

**SHOW** Give back to Mother Nature with Ahimsa silk saris

For eco-conscious women, Shubha Rao of Surya and weaver Kusuma Rajaiah from Hyderabad have created a collection "Surely Ahimsa". In January this year, Shubha who designs home furnishings, approached Kusuma, patent holder of Ahimsa silk, to design the collection. Says Shubha, "This is a collection for women who in this environmentally-destructive world, still want to embrace nature. Women who are by nature, sensitive and peace-loving can wear these saris as a contribution to the planet."

Ahimsa silk is a non-violent and eco-friendly process by which silk worms are not killed during the manufacture of silk. The texture and fabric of ahimsa silk saris are unique – giving it a character of its own.

Surely Ahimsa saris are light and easy to wear. Shubha found that more and more women were not wearing saris because of their weight and inconvenience, and has designed a collection that is not heavy on zari and easy to drape. Using ethnic motifs and traditional designs, Shubha stresses on the fact that the imperfections of hand-woven are the trademark of the line. "Power-loom machine saris have killed the creativity of hand-spun saris, thereby putting quantity before quality."

About 50 families from Andhra Pradesh from Dharmavaram to Srikakulam have been in the process of "Surely Ahimsa". So for women, who want to give back to society, "Surely Ahimsa" is being displayed today at Serenity, No. 8/1, 5th Main, Jayamahal Extension, 10.30 a.m. to 7 p.m. and later at Surya, No. 367, 14th cross, Sadashivnagar. Call 41204125 or 41279127.

A.M.



**ECO YARNS** Kusuma Rajaiah
PHOTO: SAMPATH KUMAR G.P.

## goingNATIVE

# Ride on

**PEOPLE** *Laura Navarro Lara is at home on the city streets*





# Silk saris take the *Ahimsa* route

PRAMILA KRISHNAN

DECCAN CHRONICLE


Kusuma Rajaiah with his *Ahimsa* silk saris

Now, the Jains too can wear silk. Being stout campaigners of non-violence, they have been shunning the pricey fabric as the yarn is drawn from the cocoons after killing the worms within. But thanks to the innovation of an Andhra based sericulturist, it is now possible to produce silk without killing the worms. Kusuma Rajaiah of Hyderabad has signed a MoU with a MBA trader in the silk capital of Kancheepuram to produce his *Ahimsa* silk saris and the duo are already beseeched with enquiries from not just retailers but also several Jain families keen on feeling the soft silk for the first time on their shoulders.

"Usually, about 15 worms are killed to produce one gram of yarn and a whole sari would mean killing over 10000 worms. I evolved a method to produce the yarn from the cocoons after the worm burst out as the butterfly and took wings. The wait was worth it as I could produce my silk without murder on my fingers," says Kusuma Rajaiah.

He recalled that when Janaki Venkatraman, wife of the then President of India R. Venkatraman, visited Andhra Pradesh in 1990, he was given the task, being a technical officer with the sericulture board, to display some silk products and explain the designs. "She asked me whether there was a sari made without killing the worms. I was stunned. That day, I decided to produce a sari without killing the worms."

Five years of toil and he could create his yarn from the cocoon after the worm tore out to fly. He made the first saris at home and even got his method patented in 2002. Orders came from US and Europe. And now a 27-year-old MBA from Kancheepuram, B. Gopinath, has signed an MoU with him to mass-produce *Ahimsa* saris, says Kusuma Rajaiah.

Gopinath is very excited at the new product in his already crowded showroom of Kancheepuram. "We have made three saris to start with but going by the huge response, I am sure we will have our hands full, literally. *Ahimsa* saris are sure to be a hit with the urban young, who are keen on green living," says Gopinath. The price tag of Rs.10000 and above, he insists is "extremely attractive since it comes with a sari you can wear with pride since it's produced after freeing many flies into nature."

# 'పట్టు' పట్టి పేటెంట్...!

## ● అహింసా పట్టుకు అంతర్జాతీయ గుర్తింపు ● ఘనత సాధించిన హైదరాబాద్‌వాసి



న్యూస్‌టుడే, హైదరాబాద్

ఆవిష్కరణలు రెండు రకాలు...
యాదృచ్ఛికం... ప్రయత్నపూర్వకం...

నెత్తిమీద యాపిల్ రాలగానే భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని కనుగొన్నాడు న్యూటన్. తాను టీ కప్పులో పట్టుగూడు అలాగే రాలిపడగానే... మెరుపు జిలుగుల చెమక్కు దారాన్ని చూసి ఆ దేశ సామ్రాజ్ఞి జీలింగ్‌పట్టును కనుగొన్నారు. అందుకే అవి 'చీనీ' చీనాంబరాలయ్యాయి. అది అకస్మాత్తుగా జరిగిన అనుకోని ఆవిష్కృతం అయితే... అహింసే మార్గంగా ఎంచుకున్న గాంధీ పుట్టిన మన దేశంలో పట్టు పురుగులను చంపకుండానే పట్టు తీసే ప్రక్రియను కనుగొన్నారు. దానికోసమే తపించారు. శ్రమించారు. సాధించారు. అంతేకాదు... దానికి పేటెంటునూ పొందారు. ఈ తరహా పరిశోధనలో ఇదే మొట్టమొదటి పరిశోధన కావడమూ విశేషం. ఆ విశేషాన్ని సాధించిన వ్యక్తి... ఆప్కోలో సాంకేతిక అధికారి కుసుమ రాజయ్య.

మన సంస్కృతిలో పట్టు వస్త్రాల ప్రాధాన్యం అంతా ఇంతా కాదు. పండగా, పబ్బం, పెళ్లి... ఏ విశేషానికైనా పట్టుబట్టలు కావాల్సిందే. మరి పట్టుపురుగును గూడు దశ (కకూన్)లో 70 నుంచి 90 డిగ్రీల సలసల కాగే వేడి నీటిలో పడేసి... పట్టు పురుగులను చంపితేనే ఆ పట్టు వస్తుంది. అలాంటి పట్టునుంచి నేసిన వస్త్రాలను పవిత్ర కార్యాలప్పుడు తొడగటం ఏమిటన్నది పలువురి ప్రశ్న. మాజీ రాష్ట్రపతి వెంకట్రామన్ భార్య జానకి, సినీనటి అమల లాంటి కొందరు ప్రముఖులు ఆప్కో సాంకేతిక అధికారి రాజయ్యను ఈ ప్రశ్న వేశారు. దాంతో ఆయన పురుగులను చంపకుండానే పట్టును తీసే ప్రక్రియ కోసం పరిశోధనలు చేశారు.

అహింసా పట్టులో పురుగు సీతాకోకచిలుక దశకు చేరాక ఎగిరిపోనిస్తారు. పురుగు వెళ్లిపోయాక మిగిలిన గూళ్లను తీసుకెళ్లి స్పిన్నింగ్ ప్రక్రియ ద్వారా వడికిస్తారు. ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. కర్ణాటక, ఒరిస్సా వెళ్లినా పనికాలేదు. చివరకు ఛత్తీస్‌గఢ్‌లోని ఇండోరమా స్పిన్నింగ్ మిల్లులో ఇది సాధ్యమైంది. 105 కిలోల పట్టుగూళ్ల నుంచి 15 కిలోల పట్టు మాత్రమే లభ్యమైంది. సాధారణ ప్రక్రియ ద్వారా 80 శాతం పట్టుదారాలు తీయగలిగితే... అహింస పట్టు రూపంలో వచ్చేది కేవలం 16 శాతమే. అయితేనేం... 1991 నాటి ఆలోచన 2001 నాటికి నెరవేరింది. తొలుత వెంకటేశ్వరస్వామికి అంగ వస్త్రాన్ని, ఆ తర్వాత అమ్మవారికీ చీరను నేయించిన రాజయ్య 2002లో పేటెంట్‌కు దరఖాస్తు చేశారు.

### ఎన్ని పేర్లో...

ఆయన తాను రూపొందించిన పట్టుకు అహింసా పట్టు అని పేరు పెట్టారు. దీన్ని చాలా మంది గాంధీ సిల్క్ అనీ, పీస్ సిల్క్, వెజిటేరియన్ పట్టు అని రకరకాలుగా పిలుస్తున్నారు. అయితే ఇది కాస్త ఖరీదైనదే. అయితేనేం... ఓ చీర తయారు కావాలంటే కనీసం 50,000 పట్టు పురుగులను చంపేయాల్సిందే. ఈ ప్రక్రియ ద్వారా నిలిచే ఆ ప్రాణాలతో పోలిస్తే... ధరలో ఆ వ్యత్యాసం ఎక్కువేమీ కాదంటారు రాజయ్య.



అహింస పట్టు చీరలు

చర్మాలు, ఇతర ఉత్పత్తులతో ఫ్యాషన్ ఏమిటని ప్రశ్నించడం

# అహింసకు జై




మామూలే. గొప్ప డిజైనర్లు కూడా అవన్నీ పెడచెవిన పెట్టేవారు తప్ప పట్టించుకునేవారే కాదు. జీన్‌పాల్ గాల్టియర్, మార్క్ జాకోబ్స్ వంటి గొప్ప డిజైనర్లు రూపొందించిన ఫర్ కఫ్స్, కాలర్స్, జంతు చర్మాలతో రూపొందిన బ్యాగుల వంటి ర్యాంపు మీద వీరవిహారం చేసేవి. అయితే ఇప్పుడిప్పుడే సంస్థలు, ఉద్యమకారుల కృషి ఫలిస్తోంది. జంతువులకు హాని చేసే విధంగా దుస్తులు, యాక్సెసరీలను రూపొందించడం మానేస్తున్నారు డిజైనర్లు. అంతేకాదు, జంతుహింసకు వ్యతిరేకంగా వారితో చెయ్యీచెయ్యీ కలిపి పనిచేయడానికీ ముందుకొస్తున్నారు! వినియోగదారులు సైతం 'యానిమల్-ఫ్రెండ్లీ' ఫ్యాషన్‌నే ఇష్టపడుతుండటంతో కంపెనీలు సైతం ఆ తరహా ఉత్పత్తులనే తయారుచేస్తున్నాయి. హింస లేకుండా కూడా ఫ్యాషన్, విలాసం సాధ్యమేనని నిరూపిస్తున్నాయి.

కులు, ఫ్యాషన్‌ప్రియులు ప్రయత్నిస్తున్నారు. నిజానికి మ.. మ.. మాస్ మార్కెట్లో కృత్రిమమైనవాటికే ఆదరణ. ఉన్నత వర్గాలవారు మాత్రమే నిజమైన జంతు చర్మాల కోసం పట్టుబడుతుంటారు.. దానికితోడు డిజైనర్ ట్యాగ్ కావాలనుకుంటారు. వాళ్లే కనుక ఆ పట్టుదల వదులుకుంటే, జంతువులకెంతో మేలు జరుగుతుంది. అందుకే ఇకపై 'యానిమల్ ఫ్రీ' ఫ్యాషన్‌కే మన ఓటు పడాలి!!

## బలయ్యే ప్రాణాలు

హ్యాండ్‌బ్యాగులు, బెల్టులు, టోపీలు, కోట్లు వంటి మనం ధరించే దుస్తులే కాదు, ఇంట్లో వాడే సోఫాలు, కార్ సీట్ కవర్లు, గోడమీది చిత్రాలు.. ఇలా ఎన్నో సందర్భాల్లో జంతువుల చర్మాలు దర్శనమిస్తుంటాయి. పిల్లలకు మనం కొనిచ్చే బొమ్మల కోసమూ వీటిని విచ్చలవిడిగా ఉపయోగిస్తుంటారు. ఈ విలాసాల కోసం పెద్ద సంఖ్యలో బలయిపోతున్నవి చిరుతపులి, పెద్దపులి, సింహం, కుందేళ్లు, పాములు, ఆవులు, ఎద్దులు, ఉడతలు, గుర్రాలు, జిరాఫీ, పాండా, ధృవప్రాంతాల్లో బతికే సీళ్లు, ఏనుగులు, కొన్ని రకాల పిల్లులు, కుక్కలు.. చెబుతూ పోతే ఎన్నెన్నో!

## అహింస సిల్క్

'ఫర్, జంతు చర్మాలతో చేసినవేవీ వాడం.. మనకేం ఢోకా లేదు..' అనుకోవడానికి లేదు. ప్రతీ శుభకార్యానికీ మనం తప్పనిసరిగా వినియోగించే పట్టుచీరలు, ధోవతులు చాలా హింస తర్వాతే తయారవుతాయని మీకు తెలుసా? ఒక్క మీటరు పట్టు వస్త్రం కావాలంటే, దాదాపు 1500 పట్టుపురుగులను తొంభై డిగ్రీల వేడిలో ఉడికించాలి! అంత హింస అవసరమా.. అన్న ఆలోచనతో మన రాష్ట్రానికి చెందిన కుసుమ రాజయ్య 'అహింస సిల్క్'ను రూపొందించారు. పట్టుపురుగులను చంపకుండా, దారం సేకరించి, దాంతో పట్టువస్త్రాలను తయారుచేస్తున్నారు. యానిమల్ ఫ్రెండ్లీ ఫ్యాషన్ కావాలనుకుంటే, వీటిని తీసుకోవడం ఉత్తమం.

వెబ్‌సైట్ : www.ahimsasilks.com

ఫోన్ : 99893 92461

ANDHRA JYOTHI 10.12.2008









...జం
...కామక

పేకాట
జయకాంతన్ కథ

ఈ రోజే మార్కెట్లోకి వచ్చింది

ఆంధ్రజ్యోతి

## ముంబయ్‌లో భారీ వర్షాలు

ముంబయ్, జూలై 2 : ముంబయ్‌లో కురుస్తున్న భారీ వర్షాలు నగర జీవనాన్ని అస్తవ్యస్థం చేశాయి. రైలు, రోడ్డు, విమానయాన వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయమ్మై రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. విమానాలు 2 గంటలు ఆలస్యంగా నడిచాయి. రైళ్ళ రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. నగరంలో చాలా చోట్ల ట్రాఫిక్ స్తంభించిపోయింది. శనివారం రాత్రి 8.30 గంటల నుంచీ ఆదివారం రాత్రి 8.30 గంటలవరకు 21.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.

# అహింసా పట్టుకు పేటెంట్ సాధించిన ఆప్కో ఉద్యోగి



అహింసా పట్టుతో ఆప్కో ఉద్యోగి రాజయ్య

హైదరాబాద్, జూలై 2 (ఆన్‌లైన్): ఆప్కోలో పని చేస్తున్న సాంకేతిక నిపుణుడు కుసుమ రాజయ్య పట్టుపురుగుల నుంచి దారం తీయడానికి ప్రవేశపెట్టిన 'అహింసా పద్ధతి'కి పేటెంటు లభించింది. ఈ ఏడాది జూన్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మేథోసంపత్తి పేటెంట్ విభాగం ఆయనకు దీనిపై పేటెంట్‌ను ఇచ్చింది. ఇప్పటివరకు పట్టు గూళ్ళ నుంచి పట్టు దారాన్ని తీయడం కోసం ఆ పురుగులు(బొంబాక్స్ మోరి) ప్యూపా దశలో ఉన్న సమయంలో 80 నుంచి 90 డిగ్రీల ఉష్ణోగ్రతతో మరుగుతున్న వేడినీటిలో వేసి చంపేస్తారు. అనంతరం వాటి నుంచి దారాన్ని వేరు చేస్తారు. ఆ పద్ధతిన తీసిన పట్టుతో రూపొందించిన వస్త్రాలను కొంతమంది అహింసా వాదులు తిరస్కరిస్తున్నారు. పురుగులను బలవంతంగా చంపి తద్వారా వచ్చిన పట్టు దారంతో తయారు చేసిన వస్త్రాలను దేవుడి గుడిలో వాడడం పట్ల కూడా కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పట్టుపురుగులను చంపకుండా వాటి ప్యూపాల నుంచి దారం తీసే పద్ధతిని హైదరాబాద్‌లోని నారాయణ గూడ ఆప్కో కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగి కుసుమ రాజయ్య కనుగొన్నారు. పట్టు పురుగులు ప్యూపా దశ నుంచి రెక్కల పురుగు దశకు చేరుకుని అవి ఎగిరిపోయిన అనంతరం గూళ్ళ నుంచి పట్టును సేకరించవచ్చని ప్రయోగాత్మకంగా రుజువు చేశారు.

వందలాది పట్టుగూళ్ళ నుంచి ఇదే పద్ధతిన దారం తీసి వస్త్రాలను తయారు చేసి చూపించారు. అయితే సాధారణ పద్ధతికి, ఈ ప ద్ధతి ద్వారా లభించే పట్టు పరిమాణంలో బోలెడు వ్యత్యాసం ఉంది. సాధారణ పద్ధతిన ఒక్కో ప్యూపా నుంచి 80 శాతం పట్టు లభిస్తే ఈ పద్ధతిన కేవలం 16 శాతం మాత్రమే లభిస్తోంది. అహింసా పద్ధతిన రూపొందించిన వస్త్రాలకు సా.దారణ పద్ధతిన తయారు చేసిన దానికన్నా అధిక ధర పలుకుతోంది. సాధారణ పద్ధతిన తయారు చేసిన పట్టు చీరకు 3000 రూపాయలుంటే అహింసా పద్ధతిన ఐదు వేల రూపాయల డిమాండ్ ఉంటుంది.

ఈనాడు 8.6.2002

# ఇకపై 'అహింసా' పట్టువస్త్రాలు

హైదరాబాద్, జూన్ 7 (న్యూస్‌టుడే): పూర్తి అహింసాయుతంగా తయారైన పట్టుచీరలు, వస్త్రాలు ఇప్పుడు లభ్యం అవుతున్నాయి. జాతీయ స్థాయిలో ఇటువంటి వినూత్న వస్త్రాలను మార్కెట్లో ప్రవేశపెట్టిన ఘనత ప్రభుత్వరంగ సంస్థ 'ఆప్కో'కు దక్కింది. ఇటువంటి వస్త్రాలు లభ్యం అవుతాయా అని మాజీ రాష్ట్రపతి సతీమణి వేసిన ప్రశ్నకు జవాబుగా ఆప్కో సంస్థకు చెందిన సాధారణ ఉద్యోగి ఒకరు వీటిని సృజించటంలో సఫలం అయ్యారు. పట్టుచీరో, పట్టు వస్త్రమో తయారుకావాలంటే పట్టుపురుగులను దాని జీవన వలయంలోని ఓ దశలో చంపక తప్పదు. మన సంస్కృతిలో పవిత్ర కార్యాలప్పుడు అందరూ పట్టువస్త్రాలు ధరిస్తారు. అయితే హింస ద్వారా రూపుసంతరించుకునే పట్టుబట్టలను కట్టుకొని అలాంటి పవిత్ర కార్యక్రమాలల్లో పాల్గొనడం ఇష్టంలేక కొన్ని వర్గాలవారు పట్టువస్త్రాలను ధరించడాన్నే స్వచ్ఛందంగా నిషేధించుకున్నారు. జైనమతం పాటిస్తున్న కొందరు ఇలాంటి నిర్ణయం తీసుకున్న వారిలో ఉన్నారు. కొద్దికాలం క్రితం మాజీ రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్ సతీమణి ఆప్కో వస్త్రాలయాన్ని సందర్శించి హింసాప్రక్రియ ద్వారా ఉద్భవించని పట్టు వస్త్రాలు ఉంటే ఇవ్వమని కోరారు. సినీనటి అమల నుంచి కూడా అలాగే అడిగారు. కొత్తతరహాలో ఏదైనా చేద్దామనుకున్న ఆప్కో మేనేజర్ (ఎక్స్‌పోర్ట్స్) కుసుమ రాజయ్య... పూర్తిగా అహింసాయుతంగా పట్టువస్త్రాలను తయారుచేసేందుకు పూనుకున్నారు. గత ఏడాది జనవరిలో మొదలుపెట్టిన ఆయన యత్నం ఈ సంవత్సరం జనవరికి ఒక కొలిక్కివచ్చింది. ఫలితంగా పూర్తిగా అహింసామార్గంలో పట్టు తయారైంది.

సాధారణంగా పట్టు తయారీలో గొంగళి పురుగుల్లాంటి పట్టుపురుగులకు మల్బరీ ఆకులను ఆహారంగా వేసి పెంచుతారు. బాంబిక్స్‌మోరీ అనే శాస్త్రీయనామం ఉన్న ఈ జీవి తన గొంగళిపురుగు దశలో ఆకులను బాగాతిని నోటినుంచి లాలాజలాన్ని స్రవింపజేస్తుంది. దీన్ని ఫైబ్రోయిన్ అని అంటారు. దీనినుంచే పట్టుదారాలు (సిల్క్ ఫిలమెంట్స్) తీస్తారు. దీనితో పాటు సెర్సిన్ అనే జిగురు లాంటి మరో స్రావం ఈ ఫిలమెంట్స్‌పై పూతగా ఏర్పడుతుంది. దీనివల్ల పట్టుకు మెరుపు వస్తుంది. పట్టుపురుగు తన చుట్టూ పట్టుదారాలను చుట్టుకొని ఒక నిద్రాణదశకు చేరుకుంటుంది. వారం లేదా పదిరోజులు అలాగే వదిలేస్తే తన చుట్టూ ఆవరించి ఉన్న గూడును (కకూన్) ఛేదించుకొని సీతాకోకచిలుక (మాత్)లాంటి దశను సంతరించుకుంటుంది. ఇదే జరిగితే పట్టుదారాలతో ఉన్న కకూన్‌కు రంధ్రం పడి పట్టుదారమంతా చిన్న చిన్న పోగులుగా తెగిపోతుంది. ఇది ఎంతమాత్రమూ లాభదాయకం కాదు కాబట్టి పట్టు తయారీదారులు పట్టుపురుగు లోపల ఉండగానే కకూన్‌లను సేకరించి 70 నుంచి 90 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద మసలుతున్న నీటిలో పడేస్తారు. అప్పుడు పట్టుపురుగులోపలే చనిపోతుంది. పట్టుదారం మాత్రం లభ్యమవుతుంది. ఒక పట్టుచీరకు సరిపోయే దారం తీయడానికి సుమారు 50వేల పట్టుపురుగులను చంపవలసి వస్తుందని అంచనా. పురుగులను చంపకుండా దారం తీయాలనే ఆలోచన వచ్చిన తర్వాత రాజయ్య దానిపై చాలా కృషిచేశారు. కొంత పరిశోధన తర్వాత చిత్తూరు జిల్లా పలమనేరు వెళ్లి... పట్టుపురుగు సీతాకోకచిలుకలాంటి దశకు చేరుకొని ఛేదించి వదిలివేసిన పట్టుగూళ్ల (కకూన్స్)ను సేకరించారు. వీటిని ముడి దూదికి సమానమైనదానిలాగా పరిగణించారాయన. దూదిని వడికించి నూలు తీసినట్లు వీటినీ వడికించి పట్టు దారాన్ని రాబట్టారు. ఒకసారి దారాన్ని రీలింగ్ చేశాక ఇక నేత కార్యక్రమం మామూలే. అయితే సాధారణ ప్రక్రియ ద్వారా 80 శాతం దారం వస్తే, అహింసాప్రక్రియ ద్వారా కేవలం 16 శాతం మాత్రమే లభ్యమవుతుంది. అయితే మొదటిప్రక్రియలో కొంత పట్టు తరుగుదల కింద నష్టమవుతుంది. రెండో ప్రక్రియలో తరుగుదల ఉండదు. సాధారణంగా తయారయ్యే చీర ధర రూ. 3000 ఉంటే ఈ ప్రక్రియ ద్వారా తయారయ్యే చీర రూ.4,500దాకా ఉంటుంది. 'రక్షణపొందుతున్న ప్రాణాల విలువతో పోల్చితే, ఖర్చయ్యే సొమ్ము ఎక్కువైనా దాని విలువ చాలా తక్కువ' అని కేంద్రమంత్రి మేనకాగాంధీ పట్టుతయారీ గురించి తెలిసిన తర్వాత ఒక వ్యాసంలో వ్యాఖ్యానించారు. మొదటిదానిలో ఉన్నంత మెరుపు రెండో ప్రక్రియద్వారా తయారైన చీరలో ఉండదు. కానీ మన్నికలో మాత్రం రెండూ సమానమే. అయితే ఇప్పటి వరకూ తయారయిన చీరలు కేవలం 30 మాత్రమే. సాధ్యమైనంత తక్కువ ధరకు చీరలు ఉత్పత్తి చేసేందుకు యత్నాలు సాగుతున్నాయి. ఒకవేళ ఈ ఖర్చును గణనీయంగా తగ్గించి, మార్కెట్ అవసరాలకు తగినన్ని చీరలు ఉత్పత్తి చేయగలిగితే హింసకు తావివ్వకూడదనే పలువురి సెంటిమెంట్స్‌కు అనుగుణంగా పూర్తిగా అహింసామార్గంలో పట్టు తయారయ్యే ప్రజాదరణకు నోచుకునే అవకాశం ఉంది.

# ఆలయాల గోడలపై భూ బకాసురుల పేర్లు!

(న్యూస్‌టుడే, హైదరాబాద్)

ఎంతో ఔదార్యంతో ఓ ఆలయానికి భారీ చందా ఇస్తే, ఎంత మహారాజ పోషకుల కేటగరీ అయినా సరే, ఆ గుడి గోడపై కనీ కనిపించని చోట్ల రాసి ఉంచే పేర్ల జాబితాలో చేరతారు. ఏడాదికోసారి ప్రత్యేక పూజకు, ఉచిత వసతికి అర్హులవుతారు. అంతే! అయితే ఆలయ భూములను ఎన్నో ఏళ్లుగా దున్నుకుంటూ పైసా చెల్లించని ప్రబుద్ధులు, ఆ భూముల కబ్జాదారులు, ముష్టి పడేసినట్లు అరకొర కౌలుతో మాన్యాలను అనుభవించే 'అక్రమార్కులు', ఇతర ఆస్తులపైనా ఎంతో ఆదాయం వస్తున్నా కాసింతే దేవుడికి విదిల్చే 'వక్రమార్గులు' ... ఇప్పుడిక ఇలాంటి గుళ్లను మింగేసే వారి పేర్లను సైతం గుడి గోడలపైకి ప్రముఖంగా చేర్చనున్నారు. వందల కోట్ల రూపాయల విలువ చేసే లక్షల ఎకరాల్లో ఇప్పటికీ అరవై, డెబ్బై వేల ఎకరాల వరకూ కౌలు రావడం లేదు. మరో [illegible] వేల ఎకరాలకు చెల్లింపులనేవి మరీ నామ్ కే వాస్తేగా మాత్రం జరుగుతున్నాయి. వాటి ఆక్రమణదారులు ఎవరో, ఎవరెంత చెల్లిస్తున్నారో, ఇతర ఆస్తులు ఎవరెవరి చేతుల్లో ఏమేం ఉన్నాయో, వాటి పరిస్థితేమిటో వివరంగా ఆయా ఆలయాలకు వచ్చే భక్తుల ఎదుట పెడితే సరిపోతుందని దేవాదాయ శాఖ భావిస్తున్నది. ప్రముఖంగా కనిపించే చోట్లలో పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి, లేదా గోడలపైనే ఈ వివరాలను రాయించాలని అన్ని దేవాలయాలకూ ఆదేశాలను జారీ చేశారు. 6 ఏ, 6 బీ ఆలయాలకైతే ఈనెలాఖరులోగా ఈ వివరాల డిస్‌ప్లే పనులు పూర్తి చేయాలనీ గడువును నిర్దేశించారు. ఇలా చేయడం వల్ల ఆలయ ఆస్తుల వ్యవహారాలపై పూర్తి పారదర్శకతను పాటించినట్లే కాక దేవుళ్లను అక్రమార్కులు ఎలా మోసగిస్తున్నారో భక్తులందరికీ తెలిసేలా ప్రదర్శించాలనేది కూడా దేవాదాయశాఖ ఉద్దేశం. భక్తులకు [illegible] ఆలయాల ఆదాయవ్యయాల వివరాలు తెలపడం తమ శాఖ నైతిక ధర్మమని దేవాదాయశాఖ గుర్తించింది. గత కొద్ది సంవత్సరాల్లో ఏయే విభాగాల పేరిట ఎంతెంత ఖర్చు చేస్తున్నారో, ఏయే మార్గాల్లో ఎంత ఆదాయం వస్తోందో, మిగులు ఎంత ఉంటుందో... వంటి వివరాలను ప్రదర్శించాలని నిర్ణయించారు. మహానంది ఆలయంలో మరీ ఉత్సాహపడిపోయిన అధికారులు రోజువారీ ఆదాయ వ్యయాలను ప్రదర్శించడం మొదలుపెట్టారు. ఆలయ పూజారులు, సిబ్బంది ప్రవర్తన, నడత, ఆహార్యం చక్కబడి గుడిలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడాలనే భావనతో డ్రెస్ కోడ్, కోడ్ ఆఫ్ కండక్ట్‌లను ప్రవేశపెట్టినట్లే ఆలయ పాలక వర్గం పనితీరు 'వివరాల ప్రదర్శన' కార్యక్రమాన్ని ప్రారంభించారు. విరాళాలు ఇచ్చే భక్తులకు, గతంలో ఎన్నో ఆస్తులను సమకూర్చిన వారి మనోభావాలను [illegible]

'నేను పట్టుపురుగును చంపను. ప్రకృతికి వదిలిపెడతాను. దాని జీవితం నాలుగైదు రోజులే కావచ్చు. కానీ దాన్ని చంపే హక్కు మనకెక్కడుంది' అంటున్నారు కుసుమ రాజయ్య. ఊరికే అనడం లేదు. పట్టుపురుగును చంపకుండానే పట్టు వస్త్రాన్ని నేసి చూపించి మరీ చెబుతున్నారు.



✸ వస్త్రం



# అహింసా సిల్క్

## సుమారు ఐదువందల ఏళ్లక్రితం...

చైనా సామ్రాజ్ఞి జీ లింగ్ ఒక మల్బరీ చెట్టుక్రింద కూర్చొని టీ తాగుతోంది. అకస్మాత్తుగా ఆవిడ తాగుతున్న కప్పులో పట్టు గూడొకటి రాలిపడింది. అది చూసుకోకుండానే ఆవిడ టీ తాగడం పూర్తి చేసింది. అప్పటికే టీ వేడికి పట్టు గూడు కరిగిపోయి, పట్టు దారాలు మిలమిలా మెరవసాగాయి.

సిల్క్‌ను ఎవరు కనిపెట్టారంటే ఈ కథను చెబుతుంటారు.

జీ లింగ్ అనే మహారాణి సిల్క్‌ను డిస్కవర్ చేసిన విధం ఇది.

ఇప్పుడు కాలం మారింది. పట్టు వస్త్రాలు పవిత్రతకు సింబల్‌గా మారాయి. స్టేటస్ సింబల్‌గానూ మారాయి. కానీ వీటి పవిత్రతా, విలువా నిజమైనదేనా?.

పట్టుగూళ్లను ఇంగ్లీషులో కకూన్ అంటారు. కకూన్‌నుంచి పట్టు పురుగు బయటకు రాకముందే అంటే ప్యూపాదశలోనే ఆ పట్టుపురుగును చంపేయాలి. చంపేస్తున్నారు కూడా. ఆ పురుగును గూడులోనే సమాధి చేస్తున్నారు. లేనట్టయితే నూటికి పావువంతు దారం కూడా చేతికి చిక్కదు. చంపేస్తే ఎంచక్కా నూటికి తొంభైశాతం పట్టు చేతికి చిక్కుతుంది. అలా తొంభైశాతం సిల్క్‌ను రాబట్టుకోవడం వల్లే ఈ పట్టు వస్త్రాల పవిత్రత ప్రశ్నార్థకమౌతోంది.

